# పాత బంగారం

In this series, we would like to bring you golden oldies from early issues of Telugu Velugu, the news journal of the Telugu Literary and Cultural Association. We are indebted to Nehru Cherukupalli garu, who has lovingly preserved these old issues and made them available for republication. Publishing these in this electronic form will, we hope, allow a new generation of Telugu lovers to enjoy these classics.

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

## నివాళులివిగో

*Prasad Varanasi(Published June.1979)*

నివాళులివిగో! నివాళులివిగో!
వివాదప్రియులు వీరావేశులు
ప్రవాసాంధ్రులతి ప్రతిభావంతులు
దివాకరునివలె దీపించేవారికి ||ని||

తెలుగు సంస్కృతి తెలుగుసంస్థలు
నాలుగు దిక్కుల నెలకొల్పగను
విరామమెరుగక విమర్శలవిరుగక
పరిశ్రమించెడి ప్రయోజకులకు ||ని||

కార్యవర్గముల కార్యదక్షులై
భార్యలు భర్తల, భర్తలు భార్యల
మర్యాదగమరుస్తు, మంచి జాబులు (jobs) వదలే
కార్యదీక్షా పరుల కాభరణములగు, నా ||ని||

రేయింబవళ్ళు రెసిడెన్సీలలో
ప్రియాతిప్రియులకు ప్రియమైపోయి
ప్రయాస నెరుగని ప్రాణదాతలకు
దయార్ద్ర హృదయపు దివ్య వైద్యులకు ||ని||

విసుగుచెందని విక్రమార్కులై

వసుధోద్ధరణకు విద్యాలయముల
"ఇసుకలో తైలము ఇమిడియున్న ద"ని
రీసెర్చిలోమునిగి రిలాక్సవలేని వారికి ||ని||

విశ్వకర్మను బోలు ఇంజనీర్లందరికి
విశ్వశాంతిని గోరి విజ్ఞానవేత్తలుగ

ఐక్యరాజ్యసమితికై వలసొచ్చినవార్కి

సఖ్యతగూడి మన సంఘమున్నిల్పెడి వార్కి ||ని||

వయసులు చిన్నపైన తమపైఖరులందరు మెచ్చుతీరునన్

భయమును భక్తి జూపగల బాలలగన్న మహామహులార! ఏలనో

భయమును భక్తి జూపక సభాసమయంబుల బాలలు గోలజేసినన్

రయముగ వారలల్లరిని మానగ జేయరమీరె నివాళులీయగన్

Post your comments on this article